ప్రశాంతంగా ఎస్సెస్సీ పరీక్షలు

రుద్రంగిలో పరీక్ష రాసి వెళ్తున్న విద్యార్థినులు

ముస్తాబాద్‌లో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ఈనెల 18 నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రాల నుంచి సంతోషంగా బయటకు వచ్చి ఒకరికొకరు బైబై చెప్పుకుంటూ ఇళ్లకు వెళ్లారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. -ముస్తాబాద్/రుద్రంగి, మార్చి 30

కేకే, కడియం రాజీనామా చేయాలి

- స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీ మార్పు
- బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, మార్చి 30: కాంగ్రెస్‌లో చేరే ముందు బీఆర్ఎస్ గుర్తుతో గెలిచిన కడియం శ్రీహరి, కేశవరావు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో కడియం శ్రీహరితోపాటు కేశవరావుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష ప్రాధాన్యత కల్పించారని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన పిలుపుతోనే బీఆర్ఎస్ శ్రేణులు వీరిని గెలిపించారని చెప్పారు. ఉన్నత పదవులు అనుభవించి నేడు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంత కాలం బీఆర్ఎస్‌లో ఉండి అధికార మార్పు అవగానే పార్టీ మారడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడుతున్న వారికి భవిష్యత్తులో ప్రజల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన విద్యార్థులు, యువత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ వెంట నిలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌వీ నాయకులు పోతర్ల వంశీ, రుద్రవేణి ధనుష్, నడిమెట్ల సందీప్, కోడం వెంకటేశ్, ఒగ్గు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతుంది

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి

ఇల్లంతకుంట, మార్చి 30 : కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మార్పు చూపిస్తామని చెప్పి రైతులకు సాగు, తాగునీటి కష్టాలను చూపించి మార్పును రుజువు చేసిందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో సాగు, తాగు నీటి కష్టాలు లేకుండా 9 సంవత్సరాలు పాలించిందన్నారు. కాంగ్రెస్ చేతగానితనంతో బీఆర్ఎస్ పాలనపై అబాండాలు వేస్తూ రైతుల బతుకులతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

గురుకులాలను తనిఖీ చేసిన డీపీవో

సిరిసిల్ల రూరల్, మార్చి 30: తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు బద్దెనపల్లి, నేరెళ్లలోని గురుకుల పాఠశాలలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, బద్దెనపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలను మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తనిఖీ చేశారు. నేరెళ్లలోని సోషల్ వెల్ఫేర్, తంగళ్లపల్లిలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఎంపీడీవో జోగం రాజు తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్టల్‌లో మౌలిక వసతులను తనిఖీ చేసి, నివేదిక అందిస్తామని డీపీవో వీరబుచ్చయ్య తెలిపారు. తనిఖీల్లో కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సాంత ఖర్చులతో సీసీ కెమెరాలు

ముస్తాబాద్, మార్చి 30 : శాంతి భద్రల కోసం పోలీసుల విన్నపంతో డాక్టర్ భూక్యా చందర్ రూ.40 వేలు వెచ్చించి, గ్రామంలో శనివారం నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సేవాలాల్ తండాలో గిరిజన పేద కుటుంబం నుంచి ఎదిగి డాక్టర్ భూక్యా చందర్, వైద్య వృత్తిలో రాణిస్తున్నారు.

నేడు కేసీఆర్ నగర్‌లో కమ్యూనిటీ హెల్త్ క్యాంప్

సిరిసిల్ల రూరల్, మార్చి 30: తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని కేసీఆర్‌నగర్‌లో పద్మశాలీ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (పోపా) రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో సరయు హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం కమ్యూనిటీ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని పోపా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పున్నం చందర్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. పోపా డాక్టర్స్ సాయికుమార్, టీ రవళి, తదితర వైద్యులతో క్యాంప్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. హెల్త్ క్యాంపులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. క్యాంప్‌ను కేసీఆర్ నగర్ కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

వేములవాడ రూరల్, మార్చి 30 : వేములవాడ బార్ ఆసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన గుడిసె సదానందంను వేములవాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు తిరుపతి రెడ్డితో పాటు పాలక వర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గతంలో వేములవాడ ప్రాథమిక సహకార సంఘంలో సభ్యుడిగా కొనసాగిన గుడిసె సదానందం బార్ అసోసియేన్ అధ్యక్షుడిగా ఎంపికవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

సిరిసిల్ల రూరల్, మార్చి 30: రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు పోలీసుశాఖకు సహకరించాలని తంగళ్లపల్లి ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌వో, ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి కోరారు. తంగళ్లపల్లి ఠాణాలో శనివారం రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. కోడ్ అమలులో ఉందని, ఎన్నికల ప్రచార సమయాన్ని పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ సుధాకర్, రాజకీయ పార్టీల నేతలు ఉన్నారు.

రాజన్న వార్షిక బడ్జెట్ రూ.186 కోట్లు

- 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- కమిషనర్ ప్రతిపాదనకు పంపిన ఆలయ అధికారులు

వేములవాడ, మార్చి 30: వేములవాడ రాజన్న ఆలయ వార్షిక బడ్జెట్‌ను రూ.186 కోట్ల అంచనాలతో రూపొందించి రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆమోదానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయం రూ.186 కోట్లా 68 లక్షలు కాగా వ్యయం రూ.185 కోట్లా 47లక్షల అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించామన్నారు. ఆదాయం అంచనా వివరాలిలా ఉన్నాయి. స్వామివారి డిపాజిట్లు తిరిగి పెట్టుబడుల ద్వారా రూ.18 కోట్లు, స్వామివారి నిత్య సేవలైన అభిషేకం, అన్నపూజ, కోడెమొక్కుల తోపాటు ఇత ర సేవల ద్వారా రూ.36 కోట్లు, హుండీ కానుకల ద్వారా రూ.35 కోట్లు, ప్రసాదాల అమ్మకాలు రూ.24.50 కోట్లు, గోదాం సర్దుబాట్ల ద్వారా రూ.20కోట్లు, లీజులు, లైసెన్సుల ద్వా రా రూ.22.35 కోట్లు, అన్నదానం విరాళాలు, డిపాజిట్ల ద్వారా రూ.8.83 కోట్లు, స్వామివారికి ఉన్న డిపాజిట్ల ద్వారా వడ్డీ రూ.5కోట్లు, రికవరీల ద్వారా రూ.5.23 కోట్లు దత్తత ఆలయాల ద్వారా రూ.3 కోట్లు, ధర్మశాలల అద్దెల ద్వారా రూ.4కోట్లు, భారత్ గ్యాస్, కరీంనగర్‌లోని కల్యాణ మండపం ద్వారా రూ.3 కోట్లు, విరాళాల సేకరణ ద్వారా రూ.90 లక్షలు ఇ తర ఆదాయాల ద్వారా రూ.87 లక్షలుగా అం చనా వేస్తూ రూ.186.68కోట్ల ఆదాయంగా బడ్జెట్ రూపొందించారు. ఇక వ్యయం వివరాలిలా ఉన్నాయి. తిరిగి పెట్టుబడులు రూ.18.15 కోట్లు, జీతభత్యాలు, పరిపాలన వ్యయం రూ.36 కోట్లు, స్వామివారి ప్రసాదాల తయారీ, ఇతరత్రా వాటి కొనుగోలుకు రూ. 24.50 కోట్లు, సెంట్రల్ గోదాం సర్దుబాటుకు రూ.20కోట్లు, నూతన పెట్టుబడులు రూ.9 కోట్లు, ప్రభుత్వ చెల్లింపులు రూ.21కోట్లు, దత్తత ఆలయాలకు రూ.3.50 కోట్లు, నిర్మాణ పనులకు రూ.8 కోట్లు, విద్యుత్ నిర్వహణ, ఎలక్ట్రికల్ కొనుగోలు, నీటి నిర్వహణ రూ.3.50 కో ట్లు, శానిటేషన్ నిర్వహణకు రూ.3.50కోట్లు, భద్రతా సిబ్బందికి చెల్లింపులు రూ.3.20 కోట్లు, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భారత్ గ్యాస్ నిర్వహణకు రూ.3కోట్లు, నిత్యకల్యాణ భక్తుల ప్రసాదాలు, ఇతరాల కోసం రూ.3 కోట్లు, ఆలయంలో వేడుకల నిర్వహణ నిమిత్తం రూ.3కోట్లు, నాయీబ్రాహ్మణులకు ఇచ్చే కమిషన్‌తోపాటు ఇతర కాంట్రాక్టు సిబ్బంది వేతనాలకు రూ.2.20 కోట్లు, మరమ్మతుల నిర్వహణ రూ.కోటి చలివేంద్రాలు, చలువ పందిళ్ల కోసం రూ.50 లక్షలతో పాటు ఇతర వ్యయాలు రూ.22.42 కోట్లుగా అంచనాలు వేశారు. బడ్జెట్ ఆమోదానికి దేవాదాయశాఖ కమిషనర్ అనుమతి కోసం బడ్జెట్‌ను ఆన్‌లైన్ ద్వారా సమర్పించామని వారు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లకు వేళాయె

- రేపటి నుంచే ప్రారంభం
- ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం
- లక్ష్యం 3 లక్షల మెట్రిక్ టన్నులు

మొత్తం కేంద్రాలు : 259
ఐకేపీ : 44
ప్యాక్స్ : 201
డీసీఎంఎస్ : 10
మెప్మా : 4

సిరిసిల్ల అర్బన్ మండలం సర్దాపూర్ మార్కెట్‌లో సిద్ధంగా ఉంచిన యంత్రాలు

రాజన్న సిరిసిల్ల, మార్చి 30 (నమస్తే తెలంగాణ): యాసంగి ధాన్యం కొనుగోళ్లకు మార్కెటింగ్ శాఖ అంతా సిద్ధం చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి కొనుగోళ్లు ప్రారంభించాలనే సర్కారు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో 13 కేంద్రాలను తొలి విడుత ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. 70,619 హె క్టార్లలో వరి సాగు కాగా, 3లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని అంచనా వేసింది. అందుకు అనుగుణంగా మొత్తం కేంద్రాలు 259 కేంద్రాలను ఏర్పాటు చేసింది. వరి కోత లు జోరందుకున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం నుంచి ప్రారంభించేందుకు, జిల్లా మార్కెటింగ్ శాఖ ఏర్పా ట్లు పూర్తి చేసింది. మూడు లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలన్న అంచనాతో 259 కేంద్రాలను సిద్ధం చేసింది.అందులో ఐకేపీ 44, ప్యాక్స్ 201, డీసీఎంఎస్ 10, మెప్మా 4 చొప్పున కేటాయించింది. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలుండగా గ్రామాకొకటి చొప్పున, కొన్నిచోట్ల ఆమ్లెట్ గ్రామాల్లోనూ కేంద్రాలుండేలా చర్యలు తీసుకుంది. తొలి విడుతలో జిల్లాలో ముస్తాబాద్ మండలంలోని గూడెం, గంభీరావుపేట మండలం సముద్రాలింగాపూర్, వీర్నపల్లి మండలం జవర్‌లాల్ నాయక్‌తాండా, కోనరావుపేట మండలం జైసేవాలాల్ తాండాలో కొనుగోళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. కేంద్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు ప్రారంభించనున్నారు. వరికి మద్దతు ధరను ఏ గ్రేడు క్వింటాలుకు రూ.2,203, సాధారణ రకం క్వింటాలుకు రూ.2,183గా ప్రకటించింది.

పూర్తయిన ఏర్పాట్లు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్రాల్లో రైతులు తెచ్చే ధాన్యాన్ని ఆరబోసేందుకు అనువుగా ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్‌లో కాంటాలు ఏర్పాటు చేశారు. ఎండలు ముదిరినందున రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సెంటర్లలో చలువ పందిళ్లు వేయిస్తున్నారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇద్దరు ఏఎన్ఎంలతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. కాగా సర్దాపూర్ వ్యవసాయ కమిటీలో ఇప్పటికే వందల సంఖ్యలో యంత్రాలు సిద్ధం చేసి ఉంచారు. అకాల వర్షాలు కురుస్తున్నందున 8024, టార్పాలిన్లు అందుబాటులో ఉంచారు. మూడు గోదాముల్లో వడ్లను ఆరబోసుకునేందుకు స్థలాలు కేటాయించారు. విన్నింగ్ మిషన్లు 265, పాడీ క్లీనర్లు 610, తేమ మీటర్లు 550, తూనికల యంత్రాలు 700, జల్లెడలు 265తోపాటు వివిధ రకాల యంత్రాలు సిద్ధం చేసి పెట్టారు. ధాన్యం నింపేందుకు సంచులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంట మిల్లులకు పంపించేందుకు అవసరమయ్యే వాహనాల సంఖ్య వివరాలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. మిల్లులకు తరలించే ధాన్యం వాహనాలను జియో ట్యాగింగ్‌తో పర్యవేక్షించనున్నారు. కేంద్రాల్లో కొనుగోళ్లు చేయడం, బస్తాల్లో నింపిన ధాన్యాన్ని వెంట వెంట రైసుమిల్లులకు తరలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. కొన్న ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో చేర్చేందుకు ప్రతి కేంద్రంలో కంప్యూటర్లు సిద్ధం చేశారు.

ఆది దంపతులకు జేజేలు

- వైభవంగా రథోత్సవం
- పెద్దసంఖ్యలో పాల్గొన్న జనం

రథయాత్రలో పాల్గొన్న భక్తులు

వేములవాడ టౌన్, మార్చి 30 : సృష్టి, స్థితి, లయ కారకుడైన శివుడు పార్వతిని వివాహం చేసుకుని రథంలో కొలువుదీరి చల్లని చూపులతో భక్తజనాన్ని ఆశీర్వదిస్తూ ముందుకు సాగారు. రాజన్న ఆలయంలో శివకల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాల్గోరోజు శనివారం సాయంత్రం రథోత్సవం కన్నులపండువగా సాగింది. శ్రీరాజరాజేశ్వర స్వామి, పార్వతీదేవిని, శ్రీలక్ష్మీసమేత అనంత పద్మనాభస్వామివార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శివనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. వేణుగోపాలస్వామివారి ఆలయం ముందుకు చేరుకున్నాక అర్చకులు, వేదపండితులు వేదస్వస్తి చెప్పి హారతి ఇచ్చారు. ఈ రథయాత్రలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఈవో కృష్ణప్రసాద్,అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం అర్చకులు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలకు అభిషేకాలు నిర్వహించారు. వీరభద్రుని దండకాలతో జంగమయ్య సాంబశివుడు, రాజేందర్, భూమయ్య, మృత్యుంజయం, రవి, మల్లేశం శరభ గద్యాలతో రాజన్న ఆలయం దద్దరిల్లింది.

వేతనాల కోసం 'ఉపాధి' సిబ్బంది నిరసన

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ సిబ్బంది

ముస్తాబాద్, మార్చి 30: వేతనాల కోసం ఉపాధిహామీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు గొడిసెల రమేశ్ మాట్లాడుతూ, ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బందికి మూడు నెలల నుంచి వేతనలు రాక సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు చెల్లించి, కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమం అధికారి ఆనంద్ మోహన్, కనకరాజు, నవీన్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తొద్దు

పోతుగల్‌లో దవాఖాన భవనాన్ని పరిశీలిస్తున్న జడ్పీసీఇవో ఉమారాణి

ముస్తాబాద్, మార్చి 30 : ఎండలు తీవ్రమైనందున మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జడ్పీ సీఈవో ఉమారాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై మండల పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవో భాస్కరశర్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనికి హాజరైన సీఈవో మాట్లాడుతూ, అధికారులు స్థానికంగా ఉంటూ సమస్యను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ నీటి పారుదల శాఖ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకుముందు పోతుగలో రూ.1.5 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని ఆమె పరిశీలించారు.

అర్హులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

కలెక్టరేట్, మార్చి 30 : పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అర్హులైన ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వికాస్‌రాజ్ మాట్లాడుతూ, అత్యవసర సేవల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు 12డీ ఫారం సమర్పించాలన్నారు. సమీక్షలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీఈవో రమేశ్‌కుమార్, సంక్షేమాధికారి లక్ష్మీరాజం, ఏఎల్‌వో రఫీ, ఏవో, అధికారులు ఉన్నారు.

తిమ్మాపూర్‌లో మహాజన సభ

ఎల్లారెడ్డిపేట, మార్చి 30 : తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ ఆవరణలో మహాజన సభ సమావేశం జరిగింది. శనివారం జరిగిన సభలో గతేడాది ఇచ్చిన రుణాలు, వచ్చిన వసూళ్లు, రైతుల కోసం మంజూరైన ఎరువులు తదితర అంశాలపై చర్చించారు. సహకార సంఘం అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ రామగిరి సుధీర్‌రావు, గుండారపు కృష్ణారెడ్డి తెలిపారు. ఇక్కడ సంఘం వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకటనర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, కరికె శ్రీనివాస్, దొమ్మాటి నర్సయ్య, గంధ్ర ప్రభాకర్ రావు, గొట్టె సరిత, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, కస్తూరి రామచంద్రారెడ్డి, కనకట్ల సుధాకర్, కోనేటి ఎల్లయ్య, సీఈవో శశివర్ధన్, కిశోర్ సిబ్బంది ఉన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలకు

సిరిసిల్ల రూరల్, మార్చి 30: చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమని ఉత్తమ సేవా పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని బాలికల గురుకుల కళాశాలలో పీఎంశ్రీ పథకంలో భాగంగా ఎమినెంట్ ఎక్స్‌పర్ట్ టాక్ కార్యక్రమం నిర్వహించారు. చదువులో హార్డ్ వర్క్‌తో పాటు గొప్పవారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా స్ఫూర్తి పొందాలని విద్యార్థులకు సూచించారు. ఇక్కడ ప్రిన్సిపల్ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 30: యువత మత్తుకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వాసరవేని పరశురాములు అన్నారు. శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలింగ్ శాతం పెరగాలి

- ఓటర్లను చైతన్యపర్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్
- స్వీప్ కోర్ కమిటీ సభ్యులతో సమీక్ష

కలెక్టరేట్, మార్చి 30 : పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి, ఓటర్లను చైతన్యం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై స్వీప్ కోర్ కమిటీ సభ్యులతో సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన స్వీప్ కోర్ కమిటీ, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్, చునాప్ పాఠశాల, ఓటరు ప్రాముఖ్యత వివరిస్తూ చేపట్టాల్సిన కార్యక్రమాల కార్యాచరణను స్వీప్ నోడల్ అధికారి అదనపు డీఆర్డీవో శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ, జిల్లా పరిధిలో మొత్తం 4 లక్షలా70 వేల 438 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్క ఓటరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేసి వారి ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో ఉన్న ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ద్వా రా ఓటు ప్రాముఖ్యతను తెలుపాలన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, సీనియర్ సిటిజన్లు అంతా తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపా రు. వృద్ధాశ్రమాలు, దివ్యాంగుల సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారి శ్రీనివాస్, పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, డీపీఆర్వో వంగరి శ్రీధర్, ప్రసారభారతి ఆల్ ఇండియా రేడియో లక్ష్మీనారాయణ, డీపీవో వీరబుచ్చయ్య, డీఈవో మేశ్‌కుమార్, డాక్టర్ సుమన్‌మోహన్, రామదాసు, టీ శ్రీనివాస్, పీ లక్ష్మీరాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి

డ్రగ్స్ నివారణ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్పీ

సిరిసిల్లరూ